జోగుళాంబ సన్నిధిలో మాజీ మంత్రి

ఆలయంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులు

అలంపూర్, ఆగస్టు 2 : అలంపూర్ క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన ఆరు ద్రోత్సవం, అమ్మవారి శాకాంబరి అలంకరణ కార్యక్రమాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పురేందర్‌కుమార్ అర్చకులతో సాదర స్వాగతం పలికారు. అలాగే డీఎస్పీ సత్యనారాయణ ఆలయంలో పూజలు చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఆగస్టు 2 : పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని అందుకు దోమల నివారణే పరిష్కార మార్గమని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఉదయం జిల్లా కేంద్రంలోని 5వ, 18వ వార్డుల్లో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లలు ఇంటింటికీ తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తుండగా కలెక్టర్ కూడా కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వచ్చే సోమవారం నుంచి స్వచ్ఛదనం–పచ్చదనం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు జిల్లా, మండల అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, జెడ్పీ సీఈవో యాదయ్య, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెద్దమందడి, ఆగస్టు 2 : గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని జగత్‌పల్లి, మనిగిల్ల, గట్ల ఖానాపూర్ గ్రామాల్లో పర్యటించి డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలంలో సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలార్వా అభివృద్ధి చెంది డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నీడీఎం చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, ఆగస్టు 2 : మండలంలోని నాగల్‌కడ్మూర్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో టీజీ సీపీడీసీఎల్ సీడీఎం చైర్మన్ ముజఫర్ ఫరూక్‌ను కలిసి వినతపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు జగన్ రెడ్డి, మహిమూద్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే టీపీసీసీ గీత కార్మిక సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరాజుగౌడ్‌తో కలిసి విద్యుత్‌శాఖ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సీడీఎం చైర్మన్ వెంటనే సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్‌ఖాన్, తులసీరాజ్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Kothakota కి చెందిన G. Balasubramanyam S/o G.Shivanna, aged 32 years, Occ: Agriculture, R/o H.No.11-125, station road, Kothakota, Wanaparthy Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) ఇట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నాడు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of Open plot No.28 total extent 133.33 Sq.yards, in Sy.No.617 situated within the limits of Kothakota Village & Mandal, Wanaparty Dist.
Bounded by: East: Plot No.47, **West:** 15 ft road, **North:** Land of others, **South:** Plot No.29.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

అక్రమ కట్టడాలను ఆపాలి

గట్టు, ఆగస్టు 2 : మాచర్లలోని పేద దళితులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ఎస్సీ కార్పొరేషన్ సేకరించిన భూమిలో మాల సామాజిక వర్గం చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపాలని ఎస్సీ నాయకులు తాసీల్దార్ సరితారాణికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేద దళితులకు ఇండ్ల పట్టాలు ఇవ్వడానికి కార్పొరేషన్ 393 సర్వేనెంబర్‌లో 2ఎకరాల 18గుంటల భూమిని సేకరించిందన్నా రు. అయితే దీనికి సంబంధించి ఎవరికీ ఇండ్ల పట్టాలను ఇవ్వలేదన్నారు. అయితే మా లలు కొందరు ఈ స్థలాలకు ఆక్రమించుకొని అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నారన్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి నిర్మాణాలను తొలగించి, అర్హులైన పేద దళితులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతు, నర్సింహులు, వీరేశ్, డేవిడ్, దుల్ల య్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛదనం..పచ్చదనం’ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కలెక్టర్ సంతోష్

గద్వాల,ఆగస్టు 2 : స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సంతోష్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో స్వచ్ఛదనం...పచ్చదనంపై శుక్రవారం అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు కొనసాగనున్న స్వచ్ఛదనం...పచ్చదనం కార్యక్రమాన్ని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలో ఐదురోజులపాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను అధికారులకు వివరించారు. ఆయా శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ప్ర త్యేకాధికారి, కార్యదర్శి, ఆశ కార్యకర్త,వీఏవోలతో కమిటీ ఏర్పాటు చేసి నిర్ధేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. తక్షణమే కమిటీలు ఏర్పాటు చేసుకొని మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో సమా వేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యచరణను రూపొందించు కోవాలని సూచించారు. అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి కార్యాచరణను పర్యవేక్షించి నివేదికలను రోజువారీగా అందజేయాలని ఆదేశించారు. వానకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉన్నందున పారిశుధ్య పనులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా అందరినీ భాగస్వాములు చేస్తూ స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమ ప్రారంభం రోజున ఎక్కడిక్కడ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. పచ్చదనం పెంచడంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు. వసతిగృహాలు, పాఠశాలలు ఆరోగ్యకేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో రాంచందర్, జెడ్పీసీఈవో కాంతమ్మ, వివిధశాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండలస్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

మెరుగైన విద్యను అందించాలి

గద్వాల రూరల్, ఆగస్టు 2 : విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు సమాజంపై సరైన అవగాహన కలిగించేలా బోధించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సంతోష్‌కుమార్ సూచించారు. మండలంలోని అనంతపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు రిజిస్టర్‌లను పరిశీలించి సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే వంట రూమ్, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. సమాజం, పరిసరాలపై అవగాహన కలిగించేలా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ రమణ, గ్రామ కార్యదర్శి రాధ, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు

- సీఎంతో ముఖాముఖి కార్యక్రమానికి బయలుదేరిన టీచర్లు
- జెండా ఊపి బస్సులకు ప్రారంభించిన కలెక్టర్

గద్వాల, ఆగస్టు 2 : ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు సీఎం రేవంత్‌రెడ్డితో ముఖాముఖి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సుల్లో బయలు దేరగా కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం హైదరబాద్‌లోని ఎల్బీస్టేడియంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో సీఎం ముఖాముఖి కార్యక్రమానికి 9బస్సుల్లో ఉపాధ్యాయులు తరలివెళ్లినట్లు చెప్పారు. కార్యక్రమానికి 360మంది ఉపాధ్యాయులు వెళ్లినట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, విద్యాశాఖ అధికారి ఇందిర, డీఎస్‌వో ఆనంద్, ఈడీ రమేశ్‌బాబు, ఎంఈవో సురేశ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

వనపర్తి టౌన్, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేశారని ఈ తీర్మానం వర్గీకరణకు ఉపయోగపడిందన్నారు. మందకృష్ణ మాదిగ 30ఏండ్ల సుధీర్ఘ పోరాటం అభినందనీయమన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కంచె రవి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, రహీం, యువ నాయకులు హేమంత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు దానయ్య, యాదయ్య, తిరుపతయ్య, రాములు, శేఖర్, యాదయ్య, చెన్నయ్య, రామచంద్రయ్య, చంద్రయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, బుచ్చయ్య, చెన్నయ్య, శంకర్, మన్నెం, రాము, ఆంజనేయులు రమేశ్ పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

మల్దకల్, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణ అమలుకు సుప్రీంకోర్టు అమోదం తెలపడంతో మండలంలోని బిజ్వారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ రాజారెడ్డి హాజరై క్షీరాభిషేకం చేసి స్వీట్లను పంపిణీ చే శారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తిరుమలేశ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దేవసహాయం, దాస్, వెంకటన్న, కర్రెన్న, తిమ్మోతి, ఆనంద్, రాజు, రాజవర్ధన్, ఆటో రాముడు ఈదన్న పాల్గొన్నారు.

నాయస్థానం తీర్పు చారిత్రాత్మకం

అయిజ, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

మందకృష్ణ కృషి అభినందనీయం

గట్టు, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు, ఇదే క్రమంలో దీని కోసం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కృషి అభినందనీయమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గట్టు, బలిగేరలో శుక్రవారం సంబురాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నారాయణరెడ్డి, ఎమ్మార్పీఎస్ , వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇమ్మానియేల్, బం డారి డేవిడ్, ఎంజీ నర్సింహులు, మాచర్ల ప్రకాశ్, ప్రవీణ్, ఆనంద్, సునంద్ పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, ఆగస్టు 2 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అమలుపై సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు డీవై రామన్న ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చరణ్ , జిల్లా నాయకులు ఆంజనేయులు , ఎంఈఎఫ్ నాయకులు వీరన్నలను ఇటిక్యాల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

బిజ్వారంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డికి స్వీట్లు తినిపిస్తున్న యూత్ సభ్యులు

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, ఆగస్టు 2 : పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తాజా మాజీ సర్పంచులు శుక్రవారం చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పెబ్బేరు మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, మాజీ సర్పంచులు రాజవర్ధన్‌రెడ్డి, జూదం వెంకటేశ్, గట్టయ్య, మధును అరెస్టు చేసి వదిలిపెట్టినట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, ఆగస్టు 2 : పంచాయతీల్లో పెండింగ్ బిల్లుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ మేరకు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మండలంలోని మాజీ సర్పంచులను శుక్రవారం తెల్లవారు జామున పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామాల్లోని ప్రభుత్వం నిర్దేశించిన పనులను సొంత ఖర్చులతో పూర్తి చేశామని, బిల్లులు చెల్లించాలని తమ గోడును సీఎంకు తెలుపాలనే ఉద్దేశంతో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు తెలిపారు. అరెస్టు అయిన వారిలో ఎద్దుల నగేశ్, శంకర్, గోపాల్‌నాయక్, బుచ్చన్న పాల్గొన్నారు.

నిర్బంధించడం సరికాదు

పాన్‌గల్, ఆగస్టు 2: గ్రామపంచాయతీల్లో గతంలో చేసిన అభివృద్ధి పనులుకూడా ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు మండలంలోని పలువురు సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండల నాయకులు మేస్త్రీరాములు, బాలస్వామి, నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో సమస్యల పరిష్కారంకోసం పోరాడుతున్న వారిని అక్రమ అరెస్టులకు పాల్పడడం సరికాదన్నారు. కార్యక్రమంలో బోయిని నాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ రోషన్న పాల్గొన్నారు.

18 మంది చిన్నారులకు విముక్తి

- ఎస్సీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, ఆగస్టు 2 : ఈ ఏడాది జూలై 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల్లో జిల్లా వ్యాప్తంగా 18(బాలలు-11,బాలికలు-7) మంది చిన్నారులను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు జోగుళాంబ గద్వాల ఎస్పీ తోట శ్రీనివాసరావు ప్రకటనలో పేర్కొన్నారు. 11 మంది బాల కార్మికుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ముగ్గురు యాజమానులకు లేబర్ శాఖ అధికారులు జరిమాన విధించినట్లు వివరించారు.

పాలం తగాదాలో ఒకరికి తీవ్రగాయాలు

గట్టు, ఆగస్టు 2 : పాలం తగాదాలో ఒకరికి తీవ్రగాయాలుకాగా మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని ఆరగిద్దలో గురువారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై కేటీ మల్లేశ్ కథనం ప్రకారం..చిన్న బతుకన్న తన కున్న 2ఎకరాల.5గుంటల భూమిలో ఎకరం.30గుంటల భూమిని అన్న తిమ్మప్పకు రూ.1,70,000లకు విక్రయించాడు. అయితే రిజిస్ట్రేషన్ చేయించలేదు. ఈ విషయంలో అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా వివాదం నడువగా పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా పెట్టించారు. అయితే అదనంగా మరో రూ.2లక్షలు ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేయిస్తానని బతుకన్న మొండికేశాడు. ఈ క్రమంలో కర్ణాటకలో పాలం కౌలు చేసుకుంటూ అక్కడే ఉంటున్న బతుకన్నకు తిమ్మప్ప కుమారుడు జయన్న ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ పాలం ఎలా సాగుచేసుకుంటావంటూ బెదిరించాడు. ఆ రోజే బతుకన్న, భార్య రాములమ్మ ఆరగిద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో తిమ్మప్ప కుటుంబసభ్యులతో పాటు ఇతర బంధువులు బతుకన్న ఇంటికి వెళ్లి కట్టెలు, రాళ్లు, సైకిల్‌చైన్‌తో దాడికి చేశారు. ఈ దాడిలో చిన్న బతుకన్న తలకు తీవ్రగాయంకాగా రాములమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేటీ మల్లేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనాథలకు సస్పెండెడ్ మీల్స్

అయిజ, ఆగస్టు 2 : పట్టణంలోని గురురాఘవేంద్ర హోటల్‌లో అనాథలు, అభాగ్యుల ఆకలి తీర్చేందుకు సస్పెండెడ్ మీల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ సీనియర్ నాయకుడు సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం సస్పెండెడ్ మీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. హోటల్‌కు వచ్చి భోజనం, టిఫిన్ చేసిన ఉద్యోగులు, సంపన్నులు, దాతలు హోటల్ యజమానికి ఒక మీల్స్ గానీ, టిఫిన్‌కు గానీ నగదు చెల్లించి, నోటీస్ బోర్డులో పేరు నమోదు చేస్తే ఎంతో మంది నిరుపేదల ఆకలి తీర్చేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

ప్రిన్సిపాల్ బదిలీ

మల్దకల్, ఆగస్టు 2 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ లింగం బాలానగర్ ప్రభుత్వ కళాశాలకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం కామర్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న నర్సింహులు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు.అలాగే శిశుసంక్షేమ శాఖ మల్దకల్ ప్రాజెక్టు సీడీపీవోగా పనిచేస్తున్న కమలాదేవి మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈమె స్థానంలో ఇంకా ఎవరూ చార్జ్ తీసుకోలేదు.

ముందస్తు అరెస్టులు సమంజసం కాదు

పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన రేవల్లి మండల మాజీ సర్పంచులు

గోపాల్‌పేట, ఆగస్టు : పోలీసులు తమను ముందస్తు అరెస్టు చేయడం సమంజసం కాదని రేవల్లి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గౌతమి శివరాంరెడ్డి, రమేశ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులు పదవీకాలంలో పూర్తి చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు ఇప్పటివరకు రాకపోవడంతో రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన ఉమ్మడి మండల మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం నిర్దేశించిన పనులను, సొంత డబ్బులతో పూర్తి చేశామని, సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటికీ చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు నేటికీ రాకపోవడంతో అప్పుల బాధతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటే దాన్ని నిరసిస్తూ, శాంతియుతంగా రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ వద్ద నిరసన కోసం వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ లక్ష్మి, సునీల్, తిరుపతి, జగదీశ్, నారాయణ ఉన్నారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

ఇటిక్యాల, ఆగస్ట్ 2 : గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడి పిలుపునిచ్చారు. మాజీ సర్పంచులు అయ్యమ్మ, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్, శాలి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కొత్తకోట, ఆగస్టు 2 : గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని శుక్రవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కొత్తకోట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎన్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని గ్రామ పంచాయతీ వర్కర్స్ బడ్జెట్ వచ్చినప్పటికీ నిర్వేన్, కానాయపల్లి, వట్టెవాట, ముమ్మళపల్లి తదితర గ్రామాల్లో మూడు నెలల నుంచి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వకుంటే సమ్మె చేపడుతా మని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ వర్క ర్స్ బొజ్జన్న, తిరుపతయ్య, బాలయ్య, శివరాములు, వెంకటేశ్, శాలి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయాలి

పెబ్బేరు, ఆగస్టు 2 : తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 5వ తేదీ నుంచి చేపట్టబోయే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఆర్‌డీవో నాగేంద్ర కోరారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9వ తేదీ వరకు ఐదు ర